TELTEL/2021/81079 ఆంధ్రప్రదేశ్

తెలుగు జాతీయ దినపత్రిక

అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

CIRCULATED FROM TELANGANA, ANDHRA PRADESH, TAMIL NADU AND KARNATAKA

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్ జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231

## గ్రూప్- 2 పరీక్ష ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల.. జులై 28న మెయిన్స్

గ్రూప్- 2 పరీక్ష ప్రిలిమ్స్ ఫలితాలను ఏపీపీఎస్సీ బుధవారం (ఏప్రిల్ 10) ప్రకటించింది. ఫలితాలను ఏపీపీఎస్సీ వెబ్సైట్లో అందుబాటులో ఉంచింది. జులై 28న గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష జరగనుందని తెలిపింది. 1:100 నిష్పత్తిలో గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫలితాలను ఏపీపీఎస్సీ ప్రకటించింది. గత ఏడాది డిసెంబర్ 7న గ్రూప్ -2 నోటిఫికేషన్ జారీ అయింది. ఫిబ్రవరి 25న గ్రూప్ 2 ప్రిలిమ్స్ పరీక్ష జరిగింది.

గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డుస్థాయిలో ఏడు వారాల్లో గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫలితాలీను ఏపీపీఎస్సీ ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా 899 పోస్టులకి గ్రూప్-2 పరీక్షలను నిర్వహిస్తున్నారు.

మొత్తం 4,04,037 మంది అభ్యర్థులు గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్షలు రాయగా 92 వేల మంది క్వాలిఫై అయ్యారు. త్వరలోనే గ్రూప్ వన్ ప్రిలిమ్స్ ఫలితాలను కూడా ఏపీపీఎస్సీ ప్రకటించనుంది.

| గురువారం, ఏప్రిల్ 11, 2024 | AKSHARA VIJETHA Telugu Daily | సంపుటి : 4 | సంచిక : 185 | వెల : రూ. 6.00 | పేజీలు : 06 |
|---|---|---|---|---|---|

# బాబుది బోగస్ రిపోర్ట్.. జగన్ది ప్రొగ్రెస్ రిపోర్ట్





అక్షర విజేత,పల్నాడు జిల్లా

జిత్తులమారి పార్టీలు మోసాలు, కుట్రలు చేస్తున్నాయంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు కుట్రలను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా 12వ రోజు బుధవారం సాయంత్రం పల్నాడు జిల్లా పిడుగురాళ్ల అయ్యప్పనగర్ బైపాస్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ మనం సిద్ధం సిద్ధం.. అంటే, వారికి యుద్ధంగా ప్రతిధ్వనిస్తోందన్నారు. చంద్రబాబుకు ఓటేస్తే పేదవాళు మోసపోతారు "ఈ ఎన్నికలు జగన్కు, చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు కావు. ప్రజలకు, చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు. జగన్కు ఓటేస్తే.. ఇప్పుడున్న పథకాలు కొనసాగుతాయి. చంద్రబాబు అంటే ఎన్నికల ముందు గంగా.. అధికారం దక్కిన తర్వాత చంద్రముఖి. చంద్రబాబుకు ఓటేస్తే పేదవాళ్లు మోసపోతారు. ఇవి పేదల తలరాతను మార్చే ఎన్నికలు. మేం ఎప్పుడూ పేదల పక్షమే. జరుగుతున్న మంచి కొనసాగాలంటే జగలకు ఓటేయాలి. బాబుకు ఓటేస్తే ఇప్పుడున్న పథకాలన్నీ ఆగిపోతాయి.. పచ్చమీడియా గాడిదను తీసుకొచ్చి గుర్రం అని ప్రచారం చేస్తాయి" అని సీఎం జగన్ మండిపడ్డారు. రైతన్నకు చంద్రబాబు చేసిందేమీ లేదు "రైతు రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా?. పగటిపూట 12 గంటల ఉచిత విద్యుత్ ఇస్తానన్నాడు... ఇచ్చాడా? బ్యాంకుల్లో పెట్టిన బంగారం విడిపిస్తానన్నాడు.. విడిపించాడా? రైతులకు సున్నా వడ్డీ, ఇన్పుట్ సబ్సిడీ ఎగ్గొట్టేశాడు.. మనం వచ్చాక రైతన్నకు తోడుగా ఉన్నాం. విత్తనం నుంచి పంట కొనుగోలు వరకు రైతున్నకు తోడుగా ఉన్నాం. రైతన్నకు చంద్రబాబు చేసిందేమీ లేదు" అని సీఎం జగన్ పేర్కొన్నారు.. "ప్రతి ఏడాది రైతు భరోసా ద్వారా రూ.13,500 ఇచ్చాం. పగటిపూటే 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ప్రతి గ్రామంలోనూ రైతు భరోసా కేంద్రాలు నెలకొల్పాం రూ.64 వేల కోట్లతో ధాన్యం సేకరణ చేపట్టాం. ఏ సీజన్లో లోని ఇన్పుట్ సబ్సిడీని ఆ సీజన్లోనే ఇస్తున్నాం. సున్నా వడ్డీకే రుణాలిచ్చాం. 35 లక్షల ఎకరాలకు శాశ్వత భూ హక్కులు కల్పించాం" అని సీఎం జగన్ వివరించారు. ఇంతకంటే జగన్ పాలనకు మీరిచ్చే సర్టిఫికెట్ ఏం ఉంటుంది "వాలంటీర్ల వ్యవస్థను చూస్తుంటే చంద్రబాబు గుండెల్లో రైళ్లు పెరిగెడుతున్నాయి. వాలంటీర్లకు రూ.10వేలు ఇస్తామని చంద్రబాబు అంటున్నాడు. ఇలాగైనా జగన్ పాలన బావుందని చంద్రబాబు ఒప్పుకున్నాడు. ఇన్నాళ్లూ వాలంటీర్ల వ్యవస్థపై చంద్రబాబు విషం చిమ్మారు. అప్పుడు వాలంటీర్లకు రూ. 10వేలు ఇస్తామంటున్నారు... ఇంతకంటే జగన్ పాలనకు మీరిచ్చే సర్టిఫికెట్ ఎం ఉంటుంది. తిరగబడే సరికి చంద్రబాబు మారిపోయాడు. ఇప్పుడు వాలంటీర్లను మెచ్చుకుంటున్నారు. మంచి చేశాం కాబట్టే ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్నాం" అని సీఎం జగన్ పేర్కొన్నారు.

## భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు..

అక్షర విజేత, ఇంటర్నెట్ డెస్క్:



బంగారం ధరలు రోజురోజుకు భారీగా పెరుగుతున్నాయి. తగ్గేదేలే అంటూ రికార్డు స్థాయికి చేరుకున్నాయి. అయితే, గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు పెరుగుతున్నాయి తప్పితే.. కిందకి దిగిరావడం లేదు. గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం, వెండి ధరలు ఆల్ టైం రికార్డు స్థాయి ధర పలుకుతోంది.. బంగారం 72 వేల మార్కును దాటగా.. వెండి రూ.84 వేల మార్కును దాటింది. దీంతో కొనుగోలుదారులు ఆందోళన చెందుతున్నారు. బుధవారం కూడా ధరలు పెరిగాయి. ఉదయం ఆరు గంటల వరకు నమోదైన ధరల ప్రకారం.. 24 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర పసిడి ధర అక్షరాలా 71 వేల 740 రూపాయలుగా ఉంది.. వెండి కేజీ రూ.83,400 లుగా ఉంది. ఇప్పుడే ధరలు ఇలా ఉంటే.. పెళ్లిళ్ల సీజన్ నాటికి ధరలు మరింత పెరుగుతాయన్న వ్యాపార వర్గాల అంచనాలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. అయితే.. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం, వెండికి భారీగా డిమాండ్ ఉండటంతో భవిష్యత్తులో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. కాగా.. భారతదేశంలోని ప్రధాన నగరాల్లో పుత్తడి, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఒకసారి చూడండి. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.65,910, 24 క్యారెట్ల ధర రూ.71,890 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.65,760, 24 క్యారెట్లు రూ.71,740, చెన్నైలో 22క్యారెట్లు రూ.66,710, 24 క్యారెట్లు రూ.72,770, బెంగళూరులో 22క్యారెట్ల రేటు రూ.65,760, 24 క్యారెట్లు రూ.71,740 లుగా ఉంది. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22క్యారెట్లు రూ.65,760, 24 క్యారెట్లు రూ.71,740 లుగా ఉంది.

## చంద్రబాబు, ఈనాడుపై మాజీ మంత్రి పేర్నినాని ఫైర్



అక్షర విజేత,పల్నాడు జిల్లా

చంద్రబాబును ఈనాడు జాకీలేసి లేపుతోందని మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈనాడుకు సుప్రీంకోర్టులో గట్టి దెబ్బ తగిలిందని.. మార్గదర్శి చిట్ ఫండ్ ద్వారా చట్టవిరుద్ధంగా ప్రజల నుంచి డిపాజిట్లు సేకరించారని మండిపడ్డారు. వేలకోట్లు సేకరించి పేపర్లు... టీవీలు నడుపుతున్నారని దుయ్యబట్టారు. "చంద్రబాబును రాజ్యాధికారంలో ఉంచి తన వ్యాపార సామ్రాజ్యాన్ని రామోజీ విస్తరించుకున్నారు. ఉండవల్లి అరుణ్ కుమార్ వేసిన పిటిషన్తో రామోజీ డొంకంతా కదిలింది. రోజూ పేపర్లో నీతి సూక్తులు రాసే ఈనాడు పాపాల పుట్ట. కోర్టులో కేసులు నడుస్తున్నా ప్రజల నుంచి డబ్బు వసూలు అవలేదు. సొమ్ము జనానిది.. సోకు రామోజీపీ.. చంద్రబాబుద్. సీఎం జగన్ పేద, మధ్యతరగతి వారికి అత్యధికంగా టిక్కెట్లిచ్చారు. దళితుల్లోనూ డబ్బుంటేనే టిక్కెట్టిచ్చిన వ్యక్తి చంద్రబాబు. కండువాలు కూడా వేసుకోకుండానే టిక్కెట్టిచ్చింది మీ కూటమి కాదా రామోజీ. టిప్పర్ డ్రైవర్కు టిక్కెట్ ఇచ్చారని అవమానించారు. రామోజీకి ఇవేమీ కనబడవు. తన పేపర్లో రాయడు" అంటూ పేర్ని నాని దుయ్యబట్టారు.. "కోట్లు... కోట్లు ఉన్నవాళ్లను తీసుకొచ్చి డబ్బున్నోళ్లకే టిక్కెట్లిచ్చిన వ్యక్తి చంద్రబాబు, కూటమిలో నూటికి 95 శాతం సంపన్నులకే టిక్కెట్లిచ్చారు. మార్గదర్శిలోకి వచ్చిన డబ్బు ఎవరిదో చెప్పు రామోజీ, మార్గదర్శికి సంబంధించి 50 లక్షలు పట్టుకుంటే.. ఆ డబ్బు ఎలా వచ్చిందో క్లెయిమ్ చేసుకోలేదు. పాపపు సొమ్ము పోగేసి మూటలు కట్టి.. ఆ డబ్బుతో పేసర్లు పెట్టి మాపై విషం చిమ్ముతున్నారు.

## 'జగన్ పాలన బావుందని చంద్రబాబు ఒప్పుకున్నాడు'



అక్షర విజేత,పల్నాడు జిల్లా

ఊసరవెల్లిని మించి రంగులు మారుస్తున్న చంద్రబాబును ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎండగట్టారు. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల అయ్యప్పనగర్ బైపాస్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థను చూస్తుంటే చంద్రబాబు గుండెల్లో రైళ్లు పెరిగెడుతున్నాయన్నారు. ఊసరవెల్లిని మించి రంగులు మారుస్తున్న చంద్రబాబును ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎండగట్టారు. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల అయ్యప్పనగర్ బైపాస్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థను చూస్తుంటే చంద్రబాబు గుండెల్లో రైళ్లు పెరిగెడుతున్నాయన్నారు. "వాలంటీర్లకు రూ.10వేలు ఇస్తామని చంద్రబాబు అంటున్నాడు. ఇలాగైనా ఇగన్ పాలన బావుందని బాబు ఒప్పుకున్నాడు. ఇన్నాళ్లూ వాలంటీర్ల వ్యవస్థపై చంద్రబాబు విషం చిమ్మారు. ఇప్పుడు వాలంటీర్లకు రూ. 10వేలు ఇస్తామంటున్నారు... ఇంతకంటే జగన్ పాలనకు మీరిచ్చే సర్టిఫికెట్ ఏం ఉంటుంది?. ప్రజలు తిరగబడే సరికి చంద్రబాబు మారిపోయాడు. ఇప్పుడు వాలంటీర్లను మెచ్చుకుంటున్నారు. మంచి చేశాం కాబట్టే ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్నాం" అని సీఎం జగన్ పేర్కొన్నారు. "ఊసరవెల్లి కంటే చంద్రబాబు ఎక్కువ రంగులుమారుస్తాడు. జన్మభూమి కమిటీలతో చంద్రబాబు రాష్ట్రాన్ని దోచుకున్నారు. చంద్రబాబు బతుకంతా అబద్దాలు, వెన్నుపోట్లే, చంద్రబాబు ఊసరవెల్లిని దాటిపోయారు. చంద్రబాబు మోసాలు అందరికి తెలుసు. రాష్ట్రాన్ని దోచుకోవడం, దోచుకున్నది దాచుకోవడం బాబు మనస్తత్వం. అవ్వాతాలకు ఇంటి వద్దే అందాల్సిన పెన్షన్ ఆపారు. నిమ్మగడ్డ రమేష్ ఈసీకి చంద్రబాబు ఫిర్యాదు చేయించారు. అవ్వాతాతలను ఇబ్బంది పడేలా చేశారు" సీఎం జగన్ ధ్వజమెత్తారు. "పిడుగురాళ్లలో జనసముద్రం చూస్తున్నాం. 5 ఏళ్లుగా మన ప్రభుత్వంలో ఇంటింటికి అభివృద్ధి, సంక్షేమం అందించాం. సిద్ధం, సిద్ధం అంటూ నినాదాలు మన జైత్రయాత్రకు శంఖారావాలు, చంద్రబాబు మోసాలను ఎదుర్కొనేందుకు మీరంతా సిద్ధమా?. జిత్తులమారి చంద్రబాబు కుట్రలను తిప్పి కొట్టాలి. మేం ఎప్పుడూ పేదల పక్షమే. ఇవి పేదల తలరాతను మార్చే ఎన్నికలు, చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నీ అగిపోతాయి. చంద్రబాబుకు ఓటేస్తే పేదలవాళ్లు మోసపోతారు చంద్రబాబు అంటే ఎన్నికల ముందు గంగా, అధికారం దక్కిన తర్వాత చంద్రబాబు ముఖాముఖి: జరుగుతున్న మంచి కొనసాగాలంటే జగన్ కు ఓటేయాలి" అని సీఎం విజ్ఞప్తి చేశారు. "పచ్చ మీడియా గాడిదను తీసుకొచ్చి గుర్రం అని ప్రచారం చేస్తాయి. చంద్రబాబు హయాంలో ఒక్కరికైనా మంచి జరిగిందా?. 14 ఏళ్ల బాబు పాలనలో ఒక్కరికైనా ఉద్యోగం వచ్చిందా?. చంద్రబాబు 14 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎవరికైనా ప్రభుత్వ ఉద్యోగం వచ్చిందా?. మనం వచ్చాక సంక్షేమం, అభివృద్ధి చేసి చూపించాం. మనం వచ్చాక లక్షా 35 వేల మందికి ఉద్యోగాలిచ్చాం. వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. వైద్యరంగంలోనే 54 వేల నియామకాలు చేపట్టాం. పేదలకు వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చాం. 58 నెలల్లోనే 2 లక్షల 31 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. గ్రామ సచివాలయాల్లో లక్షా 35 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చాం, జాబు రావాలంటే ఫ్యాన్ రావాలి" సీఎం జగన్ పేర్కొన్నారు.

## డిబేట్ల సవారీ దర్శనాల దళారీ!

అక్షర విజేత,పల్నాడు జిల్లా



అక్షర విజేత,తిరుపతి:

ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతిలో పే..ద్ద రాజకీయ నాయకుడినని చెప్పుకుంటూ దేవుడి దర్శనాల పేరుతో భారీగా డబ్బులు సంపాదించాడు. ఢిల్లీ లేదా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వీఐపీ, వీవీఐపీల వెనుకే పాతుకుపోతాడు. గతంలో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగి నోటాకు వచ్చినన్ని ఓట్లు కూడా రాని ఆ దళారీ.. ఇప్పుడు ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానంటూ పలువురు వ్యాపారులు, పారిశ్రామిక వేత్తల నుంచి భారీగా డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఓ ప్రముఖ రాజకీయ పార్టీకి చెందిన నాయకుడు.. కాదు కాదు.. గల్లీ నాయకుడు.. అయిన అతను తరచూ టీవీ డిబేట్లలోనే ఎక్కువగా కనిపిస్తుంటాడు. ఒకప్పుడు చంద్రబాబుని తిట్టేవాడు. ఇప్పుడు అధికార పార్టీని టార్గెట్ చేసి విమర్శలు గుప్పిస్తున్నాడు. అదేవిధంగా టీటీడీ పై ఏదో ఒక దుష్ప్రచారం చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అందుకు కారణం లేకపోలేదు. అతను ఎప్పుడు అడిగితే అప్పుడు అడిగినన్ని బ్రేక్ దర్శనాలు ఇవ్వాలి. అలా ఇవ్వకపోతే టీటీడీపై లేనిపోని ఆరోపణలు చేయడం అలవాటుగా చేసుకున్నాడు. అందుకోసమే ఉన్న ఎల్లో మీడియా అతన్ని పిలిచి డిబేట్లలో మాట్లాడించి రాక్షసానందం పొందుతోంది. ఏడాదికి 300 లెటర్లా? ప్రధాన రాజకీయ పార్టీకి చెందిన ఈ దళారి తిరుమల శ్రీవారి దర్శనాలను అడ్డు పెట్టుకుని ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగారు. గతంలో ఏడాదికి శ్రీవారి బ్రేక్ దర్శనాల కోసం 300 లెటర్లు పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం.

అక్షర విజేత



# వై ఎస్ ఆర్ సి పి లో కాపులకు పెద్దపీట

అక్షరవిజేత విశాఖ బ్యూరో::



ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కాపులకు పెద్దపీట వేశారని వైఎస్ఆర్సిపి విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు, బుధవారం కాపు సేన సంఘం ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గం పరిధిలోని ఒక ఫంక్షన్ హాల్ లో జరిగిన కాపుల ఆత్మీయ సమావేశానికి బొత్స ఝాన్సీ లక్ష్మి మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, ఈ సందర్భంగా ఝాన్సీ లక్ష్మి మాట్లాడుతూ కాపు సంక్షేమానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కొట్టుబడి ఉన్నారని, కాపులకు సముచిత స్థానం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేనని, కాపు నేస్తం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కాపులకు అండగా నిలిచారని ప్రస్తుత పరిస్థితుల్లో సేవ చేసే వారిని గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, ఎంపీగా తాను ఎన్నికైతె విశాఖ ప్రజల అభివృద్ధికి నిత్యం పాటుపడతానని ఆమె తెలిపారు, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు మాట్లాడుతూ విశాఖ కార్పొరేషన్ ఎన్నికల్లో నలుగురు కాపు సోదరులకు సీఎం జగన్ అవకాశం కల్పించారన్నారు, పెద్దల ఆశీస్సులతో సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించానని ఆయన తెలిపారు, ఈ ఐదు సంవత్సరాల లో ఇన్ ఆర్బిట్ మాల్ ,రహేజా వంటి సంస్థల పెట్టుబడులు వచ్చాయని నియోజకవర్గంలో 1400 కోట్లు పెట్టుబడులను తీసుకొని రావడం జరిగిందని ఆయా సంస్థల పనులు పూర్తయితే 2000 మందికి ఉపాధి అవకాశం కల్పించవచ్చునని తెలిపారు, విశాఖ పరిపాలన రాజధాని అయితే పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు టిడిపి హాయంలో 1995 నుండి 2004 వరకు ఉత్తరాంధ్రలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని చంద్రబాబు ఇప్పటికీ అమరావతి జపం చేస్తూనే ఉన్నారన్నారు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హాయంలో ఉత్తరాంధ్రకు సముచిత స్థానం లభించింది అన్నారు, ఇంతకుముందు కాపుల అభివృద్ధికి శ్రమిస్తున్న కాపు కుల ప్రతినిధులను బొత్స ఝాన్సీ,కేకే రాజు ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, కాపు సేన సంఘ గౌరవ అధ్యక్షులు బియన్ మూర్తి, అధ్యక్షులు రాధాకృష్ణ, అడ్వైజర్ మరియు కన్వీనర్ టి చంద్రమౌళీశ్వరరావు, జనరల్ సెక్రటరీ బి లంక భాస్కరరావు, జనపు రెడ్డి, సత్యారావు, వైయస్ఆర్సీపీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్ ఉషశ్రీ, జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, రవీంద్రనాథ్ ఠాగూర్, మూర్తి, శేషు, రాధాకృష్ణ మరియు కాపు నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# సమాజ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా వాండ్రాసి పెంచలయ్య

అక్షరవిజేత, కడప :



సమాజ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా వాండ్రాసి పెంచలయ్యను ఎన్నుకున్నట్లు సమాజ సేవా సమితి రాష్ట్ర కార్యదర్శి చింతాబాబు తెలిపారు బుధవారం జరిగిన సమాజ సేవా సమితి రాష్ట్ర సమావేశంలో రాష్ట్ర కమిటీ వాండ్రాసిపెంచలయ్యను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నికైన వాండ్రాసి పెంచలయ్య మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్యార్థుల ప్రజల సమస్యల పరిష్కారాం కోసం పోరాడుతానని వారి సమస్యలు, రాష్ట్ర కార్యదర్శి చింత బాబుకి, వాండ్రాని పెంచలయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్డీఏ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం:: వంశీకృష్ణ

అక్షరవిజేతవిశాఖబ్యూరో::



ఎన్డీఏ తోనే రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని, సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, విశాఖ దక్షిణ నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు, బుధవారం ఆయన నియోజకవర్గ పరిధిలో మసీదు వీధి, గొల్ల వీధి, స్కీం బిల్డింగ్స్, రెల్లి వీధి ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం చేశారు, ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ పరిధి పలు ప్రాంతాలను సందర్శించి ప్రజలతో మమేకమై ఎమ్మెల్యే అభ్యర్థికి గాజు గ్లాసు గుర్తుపైన, ఎంపీ అభ్యర్థికి సైకిల్ గుర్తు పైన ఓటు వేయాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు, మీ ఓటు బలంతో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు, దక్షిణ నియోజకవర్గం లో అభివృద్ధి కుంటుపడిందని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్నాదని, నాకు అవకాశం కలిపిస్తే మెరుగైన సౌకర్యాలతో పాటు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని కోరారు, కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి రాష్ట్ర పార్లమెంటు జిల్లా వార్డు స్థాయి నాయకులు అధికసంఖ్యలోకార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్లను శుభ్రం చేయటానికి ఎలక్షన్ కోడ్ అడ్డు వస్తుందా

అక్షర విజేత అనకాపల్లి::



అధికారం కాపాడుకోవడం కోసం అధికార పక్షం, అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం ప్రతిపక్షాలు తాపత్రయపడుతుంటే మధ్యలో అధికారులు ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే ప్రజలు తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలి, రోడ్లను శుభ్రం చేయడానికి కూడా ఎలక్షన్ కోడ్ అడ్డు వస్తుందా అంటూ ప్రజా సమస్యల నిర్లక్ష్యంపై ధ్వజమెత్తారు ప్రజా సంఘాల ఐక్యవేదిక నేతలు, బుధవారం అనకాపల్లి జిల్లా ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ చిన్ని యాదవ్ ప్రజా సంఘాల ఐక్యవేదిక నేతలతో కలిసి అనకాపల్లి జీవీఎంసీ పరిధిలో అండర్ బ్రిడ్జి నుంచి రైల్వే స్టేషన్ మీదుగా భీమిలిగుమ్మం, రింగ్ రోడ్డు వరకు వెళ్లే రోడ్డును పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా ప్రజాసంఘాల ఐక్యవేదిక నేతలు మాట్లాడుతూ ఈ మధ్యనే ఈ రోడ్లపై పైపులైన్లు వేసి రోడ్లను తవ్వేసి వాటిని సరిగా కప్పకుండా తూతూ మంత్రంగా వదిలేయడం వలన రోడ్డు మీద మట్టి దిబ్బలు ఏర్పడి దుమ్ము ధూళి తేలిపోవడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, రోడ్లపై పిక్క తేలిపోయి ప్రయాణికులు రోడ్లపై జారీ పడిపోయి అనేక ఇబ్బందులు పడుతున్నారని, అయినా అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని, ఒకపక్క అధికారపక్షం వారు అధికారం కాపాడుకోవడం కోసం, మరోపక్క ప్రతిపక్షాల వారు అధికారాన్ని చేదుక్కించుకోవడం కోసం పోరాటం చేస్తూ ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు, మధ్యలో అధికారులు కూడా నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసి పట్టించుకోకపోవడం దారుణమని, కూలీలను పెట్టి రోడ్లను శుభ్రం చేయడానికి ఎలక్షన్ కోడ్ అడ్డు వస్తాదా అని అధికారులను ప్రజాప్రతినిధులను ప్రశ్నించారు, వెంటనే పై సమస్యలు పరిష్కరించకపోతే స్థానిక ప్రజలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రజా సంఘాల ఐక్యవేదిక నేతలు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి ఆల్ల ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు బండి అప్పారావు, సహాయ కార్యదర్శి బొబ్బిలి గోవిందరాజులు, నటభూషణ శోభన్ బాబు సేవాసమతి చైర్మన్ ముగడ అప్పారావు, కార్యవర్గ సభ్యులు వై సాయిబాబా, సామాజిక యువ నేతలు గంటా శివ, జోగిరాల శ్రీను, లక్కీ డ్రాప్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ వైసీపీలోకి టిడిపి జనసేన నుంచి వలసలు

అక్షరవిజేత విశాఖ బ్యూరో::



గ్రేటర్ విశాఖ 35 వార్డు నుండి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ సమక్షంలో టిడిపి జనసేన పార్టీ శ్రేణులు వైసీపీలో చేరారు, వార్డు వైసిపి అధ్యక్షుడు అలుపున కనక రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నూనె మిల్లు ఆటో స్టాండ్ సంఘం, టిడిపి, జనసేన, సభ్యులకు కండువా కప్పి వాసుపల్లి పార్టీలోకి ఆహ్వానించారు, ఏ కష్టం వచ్చినా మీకు అండగా ఉంటానని ఎమ్మెల్యే గణేష్ కుమార్ గారికి భరోసా ఇచ్చారు, దక్షిణములో ప్రతిపక్షాలు ఫ్యాన్ స్పీడుకు చెదిరిపోయేలా అమూల్యమైన ఓటు వేసి తనతో పాటు ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ ని కూడా గెలిపించుకోవాలని ఆయన కోరారు, పార్టీలో చేరి కండువాలు కప్పుకున్న వారిలో అలుపున బుజ్జి,చిల్లా సీతా రెడ్డి, లాలం రాము, బాడిత సురేష్, అలుపన సూర్యనారాయణ, నెల్లి రమణ, అలుపన దసరా, దుంప రమణ, నాయన రాము, అలుపన జగన్నాథం, నెల్లి కన్నబాబు, రాజాన అప్పారావు, నిద్ర బింగ రాము, రాజాన నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ ఆర్ కె ఆర్ విద్యార్థికి గేట్ లో 20వ ర్యాంకు .....

అక్షరవిజేత,భీమవరం:



భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ విభాగం విద్యార్థి బి నిహార్ రత్న కొండ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్స్ లో చేరేందుకు జాతీయ స్థాయిలో నిర్వహించిన గేట్ లో ఈసీఈ విభాగంలో 20వ స్థానం సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు చెప్పారు. ఈ సందర్భంగా గేట్ ర్యాంక్ సాధించిన నిహార్ రత్న కొండను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఈసీఈ హెడ్ డాక్టర్ ఎన్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ 2021లో ఈసీఈ పాసైన, పోస్ట్ గ్రాడ్యుయేట్ చదువులు కోసం మంచి విద్యాసంస్థల్లో చేరాలనే పట్టుదలతో నిహార్ రత్నకొండ గేట్ ర్యాంక్ సాధించి జాతీయ స్థాయిలోనే ప్రతిష్టాకరమైన ఐఐటి, ఐ ఐ ఎస్ సి వంటి విద్యాసంస్థల్లో చేరేందుకు అవకాశం లభించిందని పేర్కొన్నారు. రత్న కొండ పట్టుదల విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా బి నిహార్ రత్న కొండ మాట్లాడుతూ తాను ఐఐటి వంటి ప్రతిష్టాకరమైన సంస్థలలో చదవాలని పట్టుదలతోనే ర్యాంక్ సాధించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఈసీఈ డిపార్ట్మెంట్ అధ్యాపకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# మైలవరం లో ఏప్రిల్ 16 న ఎస్సీల సింహగర్జన జయప్రదం చేయండి





అక్షర విజేత మైలవరం నియోజకవర్గం ప్రతినిది

విజయవాడ రూరల్ గొల్లపూడి ఎస్సీల సభ జరిగింది. 16వ తారీకు మైలవరం లో ఎస్సీల మహాసభ ను జయప్రదం చేయండి అని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ప్రకాష్ మాట్లాడుతూ.. ఎస్సీల బలం ఎంతో ఈ ప్రభుత్వానికి తెలియాలి 16 వ తారీకు జరగబోయే ఈ సభకు ప్రతి ఒక్కరు తరలిరావాలని కోరారు. మంద మురళి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూడా రోజు రోజుకు దళితులపై దాడుల పెరుగుతున్నాయని తెలిపారు. దళితుల హక్కులను ఈ ప్రభుత్వం దళితులను చిన్నచూపు చూడటం అన్యాయము అని ఆయన అన్నారు. ఏప్రిల్ 16 న మైలవరం లో జరిగే ఎస్సి మహాసభను,జయప్రద చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, మంద మురళి మోహన్ ఎస్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కొత్తపల్లి ప్రకాష్ ఎస్సీ సెల్ మైలవరం నియోజకవర్గం అధ్యక్షుడు, వీసం ప్రభాకర్ జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి, కారుమంచి దుర్గారావు జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు, మెండెం జమలయ్య ఎస్సీ సెల్ నియోజకవర్గ కార్యదర్శి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సాయి, మరియు ఎస్సీ సోదరులు, తదితరులు, పాల్గొన్నారు.

# టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ నాయకులు

అక్షర విజేత మైలవరం నియోజకవర్గం ప్రతినిది



ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి మున్సిపాలిటీకి చెందిన పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. మైలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సమక్షంలో వారంతా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఐతవరంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ వారికి పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కొండపల్లి మున్సిపాలిటీ 3వ డివిజన్ కు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకర సత్యనారాయణ, చల్లా కోటేశ్వరరావు, సుంకర శ్రీహరి , దాసరి శ్రీనివాసరావు , దాసరి తిరుమలరావు , దాసరి హరి కొండలరావు , రంగా శ్రీనివాసరావు , కాదం బాబురావు , డాకారపు వీరబాబు , దామెర్ల వెంకట్రావు తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.కొండపల్లి మున్సిపాలిటీ 27వ డివిజన్ కు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బాజీ, ఆరంపుల రామారావు గారు, బుద్ధా కనకమ్మ , కంచర్ల చుక్కమ్మ , ప్రత్తిపాటి అర్జునరావు , దూడల అప్పయ్య తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ టీడీపీ అధ్యక్షులు చుట్టుకుదురు శ్రీనివాసరావు ,27 డివిజన్ టీడీపీ అధ్యక్షులు బసవ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు

అక్షర విజేత మైలవరం నియోజకవర్గం ప్రతినిది



జి.కొండూరు మండలం తెల్లదేవరపాడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం రాత్రి జరిగిన ఆత్మీయ సమావేశంలో మైలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.తెల్లదేవరపాడు గ్రామ ఉపసర్పంచి లింగాల కుమారి ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల వెంకట్రామయ్య , ఉమ్మడి శ్రీనివాసరావు, లింగాల రామారావు (చంటి) , మొదిలి ప్రేమ్ కుమార్ , మొదిలి చందు తదితరులు టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళపై దాడి హత్యాయత్నం....

# పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు....



అక్షరవిజేత,భీమవరం:

కేవలం మాల కులం కారణంగా ఒక మహిళను దారుణంగా కొట్టి హత్యాయత్న ప్రయత్నం చేసిన ఘటన భీమవరం నియోజకవర్గం వీరవాసరం మండలం నవుదూరు సెంటర్లో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. నవుదూరు జంక్షన్ లో దళిత మహిళపై అతి కిరాతంగా దాడి చేశారు. 40 సంవత్సరాల క్రితం దళిత సామాజిక వర్గానికి చెందిన మహిళ సుజాతకి శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన బొట్టా గంగాధర్ భగవత్ సింగ్ కి ప్రేమ వివాహం పెద్దల సమక్షంలో జరిగింది. వారికి ముగ్గురు పిల్లలు జన్మించారు. అయితే కులం పేరుతో వారి మధ్య కలతలు లేపి తన భర్తకు వేరే వివాహం చేశారని ఆమె అన్నారు. గత శనివారం ఆమె భర్త సోదరుల కుటుంబ సభ్యులు ఆమెపై కులం పేరుతో దూషిస్తూ హత్యాయత్నం చేశారని ఆమె గాయాలతో ఆమెను ఆసుపత్రికి తరలించారు. ఆ సమయంలో నవదూరు జంక్షన్ లో ఆమె ఇంట్లో ఉన్న వస్తువుల మొత్తం తగలబెట్టారని, బంగారం స్వాధీనం చేసుకున్నారని ఆమె పేర్కొన్నారు. కనీసం ఒక్క చీర కూడా లేదని కన్నీటి పర్యంతమయ్యారు. ఆమె భర్త కుటుంబ సభ్యులు అయినటువంటి బొట్టా లోకేష్ , బొట్టా వెంకటకృష్ణ , బొట్టా చంద్రశేఖర్, బొట్టా సత్యవతి, బొట్టా గంగాభవాని, బొట్టా కరుణ, బొట్టా సుజాత, ఆమె కుమారుడు విజయ్ కుమార్ (బాబీ), లీల, బొట్టా జ్యోతిక, బొట్టా ప్రవల్లిక తనను తీవ్రంగా కొట్టి గాయపరిచారని, చంపుతామని బెదిరించారని, ఆమె తెలిపారు. పోలీసులు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నాకు రక్షణ కల్పించాలని ఆమె కోరారు.

# కాంగ్రెస్ కార్యాలయంలోవర్కింగ్ కమిటీ సమావేశం....!

# భీమవరం అసెంబ్లి కాంగ్రెస్ అభ్యర్థి అంకెం సీతారామ్.....





అక్షరవిజేత,భీమవరం

భీమవరం పట్టణంలో కాంగ్రెస్ కార్యాలయంలో భీమవరం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి అంకెం సీతారామ్ అధ్యక్షతన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎఐసిసి ఎలక్షన్ అబ్జర్వర్ మనోజ్ చౌహాన్ హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ మే నెలలో జరగబోవు ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల కన్నా ఉత్తమ ప్రదర్శన చూపిస్తుందని కేంద్రంలో అధికారంలోకి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నూతన మేనిఫెస్టోతో పార్టీ కర్ణాటక ,తెలంగాణలో రాష్ట్రాలలో విజయం సాధించిన విధంగానే ఆంధ్రప్రదేశ్లో కూడా ముందుకు వెళుతున్నామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సిపిఎస్ ని రద్దు చేస్తామని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుంటామని , ఆంధ్ర ప్రదేశ్ రాజధాని నిర్మిస్తామని, పెండింగ్లో ఉన్న పోలవరం ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేస్తామని అన్నారు . పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆయన ప్రకటించారు భీమవరం అంకెం సీతారామ్ , తణుకు కడలి రామారావు, నర్సాపురం కానూరు బుజ్జి పాలకొల్లు కొలుకులూరి అర్జున్ రావు, తాడేపల్లిగూడెం మారినీడి బాబ్జి ,ఉండి వేగేశ్న వెంకట్ గోపాలకృష్ణ ఈ సమావేశానికి ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మర్నీడి బాబ్జి, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపన సుబ్రహ్మణ్య రాజు( జె ఎస్ ఆర్) రాష్ట్ర అధికార ప్రతినిధి సోడాదాసి గంగయ్య పశ్చిమగోదావరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోమునాగ కేశవ్ బాబు జిల్లా స్టూడెంట్ అధ్యక్షులు చింతగుంట మహేష్ రాష్ట్ర కార్యదర్శి దుండి. రవివర్మ భీమవరం యూత్ పట్టణఅధ్యక్షులు బోనం. రవికుమార్ భీమవరం మండల యూత్ అధ్యక్షులు. మణికంఠ ముత్యం విజయకుమార్ పాకెర్ల . బాబ్జికూరెళ్ళసాయివెంకటరామరాజు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ రెబల్ అభ్యర్థిగా అబ్రహం రాబోయే

# ఎన్నికలకు సర్వం సిద్ధం.



అక్షర విజేత అరకులోయ:

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువేలి మండల కేంద్రంలో ని అక్షయ ఇన్ వద్ద బుధవారం టిడిపి ముఖ్య నాయకులు,కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం అబ్రహం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్రహం మాట్లాడుతూ ఈ ఎన్నికలు ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రతిష్టాత్మకంగా తీసుకుని సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల, పంచాయతీ, బుత్ స్థాయిలో సమన్వయంతో మరింత ప్రచారాన్ని ముమ్మరం చేయాలని కార్యకర్తలు, నాయకులకు దీశ నిర్దేశం చేశారు.మనకు ప్రజల నుండి వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేక పోటీ నుండి తప్పుకుంటారని కొన్ని దుష్టశక్తులు ప్రజలకు తప్పుదోవ పెడుతున్నారు అలాంటి మాటలను ఎవరు కూడా నమ్మవద్దని తాను ఖచ్చితంగా పోటీలో ఉండి మీ ఆశీస్సులతో గెలిచి తీరుతానని తెలిపారు అదేవిధంగా త్వరలో జరగబోయే నామినేషన్ ప్రక్రియకు ప్రజలంతా తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యకర్తలు, నాయకులతో కలిసి అక్షయ ఇన్ నుండి ఆయన నివాసం వరకు ర్యాలీగా వెళ్ళారు.ఈ కార్యక్రమంలో దివంగత నేత మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ బార్య ఇచ్చావతి,దివంగత నేత మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ తనయుడు సివేరి సురేష్,జెడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు కోట్యాడ అప్పారావు, అరకు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శాస్త్రిబాబు, ఆనంతగిరి మండల ఉపాధ్యక్షుడు సమర్ధి దొన్ను,హుకుంపేట తెలుగు యువత అధ్యక్షుడు కామేశ్వరరావు, రైతు సంఘం ఉపాధ్యక్షుడు కూడా బుషణ్, పెదబయలు మండల ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు,వైస్ ఎంపిపి పాంగి దొన్ను,మాజీ మండల అధ్యక్షుడు నీలకంఠం పాత్రో,డుంబ్రిగుడ మండల ప్రధాన కార్యదర్శి పొత్తి,పట్టం సర్పంచ్ కించెయి కృష్ణ, బింపోలు సర్పంచ్ జన్ని రామయ్య,ఎంపిటిసిలు సొమెలి బాలు,కృష్ణ,సార దొన్ను, డుంబరి నాగేశ్వరరావు,రెబల్ నేతలు కిల్లో కృష్ణ, చందర్ రావు, ధయానిధి,సివేరి ప్రశాంత్,చిన్నరావు, సల్లంగి రవికుమార్, లైకొన్,బాక నాగేశ్, శెట్టి జగన్నాథ్,సుందర్ రావు, దొయిత్రి,సింహాద్రి,నన్నరావు,కేత దేముడు,గొల్లోరి ప్రశాద్, ఆరు మండలాల

# నేను ఆశించిన అభివృద్ధి చేయలేకపోయాను

# బిల్లులు చెల్లించక రోడ్డు అభివృద్ధి నిలిచిపోయింది

అక్షర విజేత మైలవరం నియోజకవర్గం ప్రతినిధి



స్థానిక ప్రజా ప్రతినిధుల వద్ద నుంచి ఎమ్మెల్యేల వరకు ఏమాత్రం విలువలేదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పనిచేయ లేక తెలుగుదేశం పార్టీలో చేరినట్లు మైలవరం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.జి.కొండూరు మండలంలోని సున్నంపాడు, తెల్లదేవరపాడు, గంగినేని, దుగ్గిరాలపాడు గ్రామాల్లో బుధవారం రాత్రి జరిగిన ఆత్మీయ సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బొలియాశెట్టి శ్రీకాంత్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ..మైలవరం నియోజకవర్గంలో నేను ఆశించిన విధంగా అభివృద్ధి చేయలేకపోయానని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ కలలో రాజధాని అమరావతిని సర్వనాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయకుండా ఈ ప్రాంతంలో వ్యవసాయ రంగాన్ని సైతం నిర్లక్ష్యం చేశారన్నారు. జి.కొండూరు నుంచి దుగ్గిరాలపాడు వరకు రహదారి అభివృద్ధికి తను ఎంతో కృషి చేసినప్పటికీ కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించక రోడ్డు అభివృద్ధి మధ్యలోనే నిలిచిపోయిందన్నారు.విద్యుత్ బిల్లులు ఎక్కువగా ఉండటం వల్ల ఏపీకి పరిశ్రమలు రావడం లేదన్నారు. దీని కారణంగా ఏపీలో నిరుద్యోగ సమస్య పెరిగిందన్నారు. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాకు మళ్లించిందన్నారు. దీనివల్ల గ్రామా ల్లో స్థానిక ప్రజాప్రతినిధులు ఉత్సవ విగ్రహాలుగా ఉండటం తప్ప ఏం చేయలేకపోయారన్నారు. మైలవరం నియోజకవర్గంలో చెరువులను రిజర్వాయర్లుగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కార్యాలయంలో ఎన్నోసార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ఏమాత్రం ప్రయోజనం లేదన్నారు. బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ మహాకూటమి అధికారులకు వస్తే ఈ రాష్ట్ర అభివృద్ధితో పాటు పేదల సంక్షేమం సాధ్యపడుతుందన్నారు. చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్, ప్రధాని మోడీ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గణనీయంగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. ముందుగా సున్నంపాడులోని రామాలయంలో సోమవారం దర్శించుకుని సమావేశాలు ప్రారంభించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన రామిశెట్టి రమేష్ ను పరామర్శించారు. ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదుకు ఘనస్వాగతం లభించింది. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

# అరట్లకోటలో జనసేన, టీడీపీ, బీజేపీ ఇంటింటికీ ఎన్నికల ప్రచారం







మండలంలోని అరట్లకోటలో బుధవారం జనసేన, టీడీపీ, బీజేపీ కలిసి ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ అధ్యక్షులు తుమ్మల గణేష్ మాట్లాడుతూ... నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ గెడ్డం బుజ్జి ఆదేశాలు మేరకు అరట్లకోట గ్రామంలో గ్రామ దేవత శ్రీ ఓరుగుంటాలమ్మ తల్లి ని దర్శనం చేసుకుని అనంతరం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు, కమలం గుర్తు విసనకర్ర పంపిణీ చేసి, అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ గుర్తు కమలం పువ్వు మీద, ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత గుర్తు సైకిల్ మీద మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి ఇరువరని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జనసేన మండల సహాయ కార్యదర్శి గర్లంక నానాజీ, జనసేన నాయకులు వేముల గంగాధర్, నడిగట్ల వరప్రసాద్, జనసేన సెక్రటరీ వేముల భాను, చోడిశెట్టి జాజి, తుమ్మల నాని, దొమ్మేటి చరణ్, టీడీపీ నాయకులు సగుర్తి నర్సయ్య, చిట్టిపాళ్ల దొరబాబు, జనసేన, టీడీపీ నాయకులు,కార్యకర్తలు భారీ

సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవత్వం ఇంకా బ్రతికే ఉందా?

అక్షరవిజేత మైలవరం నియోజక వర్గం ప్రతినిధి :



కొండపల్లిమున్సిపాలిటీ మల్కాపురంపేట లో నివాసం ఉంటున్న దేవళ్ళ వెంకటేశ్వరావు , నాగలక్ష్మి దంపతులు భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం రూరల్ మండల ఇన్చార్జి మారాసు కృష్ణ మోహన్ ని కలిసి ఇల్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నాం ఎండలు మండిపోతున్నాయి చిన్న పిల్లలు మరియు నా భర్త వికలాంగుడు అని ఇంటి కోసం అధికారులు మరియు సచివాలయం చుట్టూ తిరిగి తిరిగి ప్రయోజనం లేకుండా పోయింది అని వాపోయారు. వారి సమస్యని విని వారు నివసించే ప్రాంతానికి వెళ్లి అక్కడ వారు నివసిస్తున్న పరిస్థితి చూసి షాక్ గురై వెంటనే హౌసింగ్ ఏ ఈ నాగరాజు తో మాట్లాడి వారి యొక్క సమస్యను వివరించటం జరిగింది ఎలెక్షన్ ప్రక్రియ మరియు కొత్త ఇల్లు సాంక్షన్ చేయుటకు ప్రస్తుతం అవకాశం లేదు,అని చెప్పటం వలన , వారికి ఇల్లు కట్టు కోవటానికి కావలసిన ఇసుక మరియు బ్రిక్స్, సిమెంట్ ను ఇవ్వటం జరిగింది. మరియు ఈరోజు భూమి పూజ చేసి పని మొదలు పెట్టటం జరిగింది. ఆ దంపతులిద్దరూ మరాసు కృష్ణ మోహన్ కు కృతజ్ఞత తెలిపారు.

# శ్రీ స్వామిఅమ్మవార్లకు అశ్వవాహనసేవ

అక్షరవిజేత, శ్రీశైలం :





శ్రీశైలక్షేత్రంలో ఉగాది ఉత్సవాలలో భాగంగా బుధవారం సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు అశ్వవాహనసేవ, అమ్మవారికి భ్రమరాంబాదేవి నిజాలంకరణకార్యక్రమాలు జరిపించబడ్డాయి. అశ్వవాహనసేవశ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అశ్వవాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించటం జరిగింది. అశ్వవాహనాధీశులైన శ్రీస్వామి అమ్మవార్లను దర్శించడం వలన సమస్యలు తీరిపోతాయని, సంతానార్థులకు సంతానం కలుగుతుందని చెప్పబడుతోంది. నిజాలంకరణశ్రీ అమ్మవారి ఉత్సవమూర్తిని భ్రమరాంబాదేవి నిజాలంకరణ స్వరూపంలో అలంకరింపజేయడం జరిగింది. అష్టభుజాలను కలిగిన ఈ దేవి శూలం, బాకు, గద, ఖడ్గం, విల్లు, డాలు, పరిఘ మొదలైన ఆయుధాలను ధరించి దర్శనమిచ్చింది. అమ్మవారి నిజాలంకరణ దర్శనం వలన సమస్యలన్ని తొలగిపోయి, సకల శుభాలు కలుగుతాయనిచెప్పబడుతోంది. కాగా పూజాదికాల తరువాతా ఆలయప్రాంగణములో ప్రదక్షణగా ఉత్సవమూర్తులకు ఆలయ ఉత్సవం నిర్వహించటం జరిగింది. ఈ ఉత్సవంతో ఉగాది ఉత్సవాలు ముగిశాయి.

## ఆనంద్ కు అండగా ప్రచారంలో దూసుకుపోతున్న బెహరా

అక్షరవిజేత గోపాలపట్నం::

విశాఖపట్నం నియోజకవర్గం లో ఎన్నికల ప్రచారంలో భాగంగా జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ కు అండగా దూసుకుపోతున్నారు, 92 వ వార్డు ఇందిరానగర్ లో భాస్కరరావు గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం చేస్తూ ప్రతి ఇంటిని సందర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని ఫ్యాను గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్రను వేసి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆనంద్ కుమార్ ను పార్లమెంటు అభ్యర్థి అయినటువంటి బొత్స ఝాన్సీ ని గెలిపించాలని వార్డు ప్రజలను అభ్యర్థించారు, సంక్షేమ పథకాలు 100% అమలు చేసిన నాయకుడు ఉన్నాడంటే ఆయన వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు, ఈ కార్యక్రమంలో కన్వీనర్లు, గృహ సారథులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంస్థల మహిళలు పాల్గొన్నారు.



## చంద్రబాబు హామీలను ప్రజలు నమ్మరు.... వలంటీర్ల సేవలు అద్వితీయం.. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



అక్షరవిజేత,భీమవరం:

చంద్రబాబు ప్రజలకు ఎన్ని హామీలు ఇచ్చినా ఎవరూ నమ్మరని రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్పష్టం చేశారు. వలంటీర్ల సేవలను తప్పు పట్టిన చంద్రబాబు నేడు వాలంటీర్లకు 10 వేల రూపాయలు చొప్పున పారితోషికం ఇస్తానని హామీ ఇస్తున్నారని, అయితే ఆ హామీలను వలంటీర్లు నమ్మరని ఆయన పేర్కొన్నారు. భీమవరం మండలంలోని కొవ్వాడ అన్నవరం, నరసింహపురం గ్రామాలలో మంగళవారం సాయంత్రం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 2014 ఎన్నికలలో చంద్రబాబు నెరవేరని 600 హామీలు ఇచ్చారని, కానీ ఒక్క హామీని కూడా ఆయన నెరవేర్చలేదని అన్నారు. ఆనాడు చంద్రబాబు ఇచ్చిన హామీలను ముఖ్యంగా బ్యాంకులకు డ్వాక్రా మహిళలు ఒక రూపాయి కూడా కట్టవద్దని రుణమాఫీ చేస్తానని, రైతులకు రుణమాఫీ చేస్తానని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీలను నెరవేర్చలేదని గుర్తు చేశారు. కరోనా లాంటి భయంకర వైరస్ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు ముప్పు తెచ్చిన సమయంలో కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలను ఆదుకున్నారని అన్నారు.

తాను ప్రాణాలను సైతం లెక్కచేయకుండా క్వారంటైన్ లో ఉన్న ప్రజలను పరామర్శించి వారి సమస్యలను అక్కడికి అక్కడే పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ 58 నెలల కాలంలో భీమవరం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.

మంత్రి పదవిని సైతం వదులుకుని భీమవరం కు జిల్లా కేంద్రాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. వచ్చే నెల 13వ తేదీన జరిగే ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని ఆయన స్పష్టం చేశారు. భీమవరం నియోజకవర్గంలో తనను అఖండ మెజార్టీతో గెలిపించే విధంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని కోరారు.

అనంతరం కొవ్వాడ అన్నవరం గ్రామంలో సుమారు 50మంది టిడిపి జనసేన సైనికులు ఎమ్మెల్యే గ్రంధి ల శ్రీనివాస్ సమక్షంలో వైసీపీలో చేరారు.



# పేదలను ఆదుకోవడంలో నేనెప్పుడూ శ్రీమంతుడినే

అక్షర విజేత మైలవరం నియోజకవర్గం ప్రతినిది



పేదలను ఆదుకోవటంలో తను ఎప్పుడూ శ్రీమంతుడినేనని, సామాన్యుడి నెత్తిన ఇద్దరు పెత్తందారులు అవసరమా? మైలవరం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ స్పష్టం చేశారు. జి.కొండూరు మండలంలోని దుగ్గిరాలపాడు గ్రామంలో గంగినేని పల్లి గ్రామంలో బుధవారం రాత్రి నిర్వహించిన ఆత్మీయ సమావేశాలో ఆయన పాల్గొన్నారు. ముందుగా గ్రామాల్లోని ఆలయాల్లో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయా గ్రామాల్లో ఆత్మీయ సమావేశాలు విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా గంగినేనిపాలెం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే కేపీ కి ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ..సామాన్యుడి భుజాన గన్ను పెట్టిన పెత్తందారులు వసంత కృష్ణ ప్రసాదును కాల్చడానికి చూస్తున్నారన్నారు. మైలవరం నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 95 శాతం స్థానాల్లో తన అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములను గెలిపించుకున్నట్లు వెల్లడించారు. ఎంతోమంది నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీల సోదరులు స్థానిక ప్రజాప్రతినిధులుగా గెలిచారని ఈ విషయంలో కూడా తాను శ్రీమంతుడునేనని పేర్కొన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల స్థానిక ప్రజాప్రతినిధులకు విలువ లేదన్నారు. అసలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేయాలని ప్రజలను సూటిగా ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతిబంధకంగా మారిందన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలు అవసరం అన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా సమాంతరంగా ముందుకు సాగాలన్నారు. అభివృద్ధి కూడా జరిగితేనే మన బిడ్డల భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఏపీ రాజధాని అమరావతిని నాశనం చేసినందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలా? అంటూ సూటిగా ప్రశ్నించారు. అమరావతి రాజధానిగా కొనసాగి ఉంటే ఈ ప్రాంతం అభివృద్ధిలో అగ్రగామిగా ఉండేదన్నారు. అమరావతిలో అన్ని కులాల వారు ఉన్నారు. అక్కడ ఒకే సామాజిక వర్గం ఉన్నట్లుగా చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రతి ఒక్కరు తిప్పికొట్టాలన్నారు. గతంలో హైదరాబాద్ అభివృద్ధి విషయంలో చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాలను, అమలు చేసిన విధానాలను దివంగత మహనీయత వైయస్ రాజశేఖర్ రెడ్డి కూడా కొనసాగించారని గుర్తు చేశారు. కానీ ఈ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు పూర్తి వ్యతిరేకంగా, ప్రతికూలంగా వ్యవహరించడం వల్ల ప్రజలు ఎంతో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజావేదిక ధ్వంసంతో మొదలైన విధ్వంసం ఎటు దారి తీస్తుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకా చింతలపూడిని నిర్లక్ష్యం చేసినందుకు వైసీపీకి ఓటేయాలా? ఏపీ రాష్ట్ర అభివృద్ధికి ప్రతిబంధకంగా మారిన వైసీపీకి ఓటేయాలా? పరిశ్రమలు లేక, రాక ఉద్యోగాలు లేనందుకు వైసీపీకి ఓటేయాలా? అని ప్రశ్నించారు. విజ్ఞులైన ప్రజలందరూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లక్ష్యాలకు అనుగుణంగా, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని, దార్శనికుడు చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని మరింత బలపరచాలని పిలుపునిచ్చారు. మైలవరం నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మహాకూటమి విజయానికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు ముందు బాబు గంగా,తర్వాత చంద్రముఖి సిఎం జగన్ మోహన్ రెడ్డి

అక్షర విజేత,పల్నాడు బ్యూరో:





వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర జైత్రయాత్రలా సాగుతోంది. పల్నాడు ప్రజలు అడుగడుగునా అభిమానం అడ్డుపడుతూ జననేతను చూడాలని, కరచాలనం చేయాలని, ఫోటో దిగాలని ప్రజలు తండోపతండాలుగా కదిలివస్తున్నారు. సంతమాగులూరుకు సీఎం జగన్‌కు స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం రొంపిచర్ల నకరికల్లు బస్సు యాత్ర సాగింది,మద్యాహ్నము దేవరంపాడు క్రాస్ రోడ్డు వద్ద భోజనం ముగించు కొని పిడుగురాళ్ల అయ్యప్ప నగర్ వద్ద బహిరంగ సభ లో సిఎం జగన్ మాట్లాడుతూ బాబుది బోగస్ రిపోర్టు, జగన్ ది ప్రోగ్రెస్ రిపోర్ట్ అన్నారు. జాబు కావాలంటే 2.3లక్షల ఉద్యోగాలు ఇచ్చిన ఫ్యాన్ కావాలా, 32వేలు ఉద్యోగాలు ఇచ్చిన తుప్పు పట్టిన సైకిల్ కావాలా,మన వాలంటీర్ వ్యవస్థను ప్రతిపక్షం మెచ్చుకోవటం కన్నా గొప్ప సర్టిఫికేటేం కావాలన్నారు. పట్టపగలే కనిపిస్తుంది జసముద్రం, గత ఐదేళ్లుగా మన ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు పల్నాటి పౌరుషమై జనసముద్రం కనిపిస్తుంది. కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు కాదు, ఈ 58 నెలలు రైతులకు అందిన భరోసా, అక్కచెల్లెమ్మల సాధికారత, పిల్లల చదవులు ఇవన్నీ కొనసాగాలా లేక మీ ఓటుతో అంధకారంలోకి వెళ్లిపోవాల అని మన తలరాతలు నిర్ణయించుకునే ఎన్నికలు, ఈ ఎన్నికలు జగన్ కు చంద్రబాబు మధ్య జరుగుతున్నవి కాదు, ఈ ఎన్నికలు పేదలకు, మోసాలకు జరుగుతున్న ఎన్నికలు,మన ఓటు మీద మన భవిష్యత్తు ఆధరాపడి ఉంటుంది కాబట్టి ఏ దారి ఎన్నుకోవలో మీ కుటుంబంతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి.. జగన్ కు ఓటు వేస్తే జరుగుతున్న మంచి కొనసాగుతుంది, అదే చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్ని ఆగిపోతాయని చరిత్ర చెబుతున్న సత్యం. చంద్రబాబు అంటేనే ఎన్నికలకు ముందు 'గంగా' అధికారం దక్కిన తర్వాత మాత్రం చంద్రముఖి అని విమర్శించారు.

## స్వచ్ఛందంగా రాజీనామాలు చేసిన పాల్మెన్ పేట గ్రామ సచివాలయ వలంటీర్లు

అక్షరవిజేత,పాయకరావుపేట.



మండలంలోని పాల్మెన్ పేట గ్రామ సచివాలయం పరిధిలోని పాల్మెన్ పేట, కొర్లయ్యపేట, రాజయ్యపేట గ్రామాలకు చెందిన గ్రామ వలంటీర్లు బుధవారం తమ ఉద్యోగాలకు స్వచ్ఛంధంగా రాజీనామాలు చేశారు. రాజీనామా పత్రాలను పాయకరావుపేట ఎంపిడిఓ కె స్వప్నకు అందజేశారు. ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి అవ్వా తాతలకు, మా చుట్టు పక్కల ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించి వలంటీర్లుగా అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వలంటీరు చొక్కా మణికంఠ మాట్లాడుతూ... పార్టీ ప్రచారంలో పాల్గొనకూడదని అంటున్నారు కాబట్టి మాకు వలంటీర్లుగా అవకాశం ఇచ్చి మా చుట్టుపక్కల ప్రజలతో మమేకం అయ్యేటట్టు చేసి, మాకు గౌరవాన్ని కల్పించిన జగన్మోహన్ రెడ్డి కోసం పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మళ్లీ జగన్మోహన్ రెడ్డిని సిఎంగా చూడాలనే సంకల్పంతో మేమంతా స్వచ్ఛంధంగా రాజీనామాలు చేస్తున్నామని అన్నారు.

## ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు మాజీ మంత్రి కన్నా లక్ష్మీ నారాయణ

అక్షర విజేత,పల్నాడు బ్యూరో:



పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గం,ముప్పాళ్ల గ్రామంలో ఇఫ్తార్ విందు లో పాల్గొన్న మాజీ మంత్రి కన్నా లక్ష్మీ నారాయణ. ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముప్పాళ్ల గ్రామ ముస్లిం మైనార్టీ నాయకుల ఆహ్వానం మేరకు ఇఫ్తార్ విందుకు హాజరయ్యి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మిఠాయిలు పంచి పెడుతూ ప్రతి ఒక్కరిని పలకరించిన సత్తెనపల్లి నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి కన్నా. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న పట్టణ మండల గ్రామ నాయకులు మైనారిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు రంజాన్ ప్రత్యేక ప్రార్థన వేళలు

అక్షర విజేత,ప్యాపిలి:



30 రోజుల కఠోర ఉపవాసాల అనంతరం బుధవారం సాయంత్రం నెలవంకకనిపించడంతో రంజాన్ పవిత్ర మాసం ముగిసినట్లు ప్రభుత్వ ఖాజీ మహబూబ్ ఖాన్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఈద్ ఉల్ ఫితర్ జరుపుకోవాలని ఆయన సూచించారు. ప్యాపిలి పట్టణంలో ఉదయం ఏడు గంటలకు క్రిందిగేరి నుంచి సామూహికంగా ఈద్ గాకు చేరుకోవాలని ఆయన అన్నారు. పట్టణ సమీపంలోని కొత్త ఈద్గాలో ఉదయం 7:45 గంటలకు రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించబడునని ఆయన తెలిపారు. పండుగ నమాజ్ కంటే ముందు ఫిత్రా దానధర్మాలు చేయాలని ఆయన సూచించారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు –జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి



అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో :

రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి శుభాకాంక్షలు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ మాసం అంతా ముస్లింలందరూ నెలరోజుల పాటు నియమనిష్ఠలతో, కఠోర ఉపవాస దీక్షతో అల్లాహ్ ను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారు. అల్లాహ్ రక్షణ, కరుణ పొందుటకు రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ, బీద, ధనిక అన్న తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత సాయం చేస్తూ సేవా దృక్పథాన్ని, చాటుతూ ఈ పండుగను జరుపుకుంటారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాస విశిష్టత అని, సర్వమత ఐకమత్యానికి, సద్భావన, సర్వమానవ సమతకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ రంజాన్ పర్వదినం ముస్లిం సోదరుల కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వెల్లివిరియాలని, అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, అందరూ ఐక్యమత్యంతో, కుల మతాలకు అతీతంగా సోదరభావంతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.